## క్లుప్తంగా

### సీఎం, మంత్రులు, విప్ చిత్రపటాలకు క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న పెరిక నాయకులు

జగిత్యాలటౌన్: పెరిక కార్పొరేషన్‌కు రూ.50 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు జగిత్యాల జిల్లా పెరిక సంఘం ప్రతినిధులు శనివారం తహసీల్ చౌరస్తాలో సీఎం, మంత్రులు, ఎమ్మెల్సీ, విప్ అడ్లూరి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన పెరిక కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పెరిక సంఘం ప్రతినిధులు బొడ్డు బుచ్చన్న, బొడ్డు లక్ష్మణ్, బొడ్డు దామోదర్, బాల ముకుందం, అంకతి గంగాధర్, అచ్చ శ్రీనివాస్, లక్ష్మణ్, కట్ట రాజేందర్, గంగాసాగర్, ఇట్టినేని రమేశ్, నల్లెల మల్లేశ్, నల్లపు మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళా సంఘాలకు రూ.2.20కోట్లు మంజూరు


మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి: మహిళా సంఘాలకు రూ.2.20 కోట్లు మంజూరయ్యాయని కమిషనర్ మోహన్ తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో మహిళా సంఘాలకు శనివారం మహిళా శక్తి పథకంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం రుణాలు అందజేస్తుందన్నారు. చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని పారిశ్రామికవేత్తలుగా రాణించడంపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో మెప్మా ఏవో శ్రీనివాస్‌గౌడ్, డీఎంసీ సునీత, టీఎంసీ సోమిడి శివ తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీవోకు సన్మానం


ఎంపీవోను సన్మానిస్తున్న ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి, కార్యదర్శులు

ఇబ్రహీంపట్నం: మండల ఎంపీవోగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్‌ను శనివారం ఇన్‌చార్జి ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

**నిల్వ నీటిని తొలగించాలి**

గ్రామాల్లో రోడ్లపై నిల్వ నీటిని తొలగించాలని ఎంపీవో చంద్రశేఖర్ గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. మండలంలోని అమ్మక్కపేటలో రోడ్లపై నిలిచి ఉన్న నీటిని గ్రామపంచాయతీ సిబ్బందితో స్వయంగా తొలగింపజేశారు. అనంతరం పారిశుధ్య పనులు పరిశీలించి, గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సరిత, సిబ్బంది ఉన్నారు.

### నిధులు మంజూరు చేయాలని వినతి


వినతిపత్రం ఇస్తున్న కౌన్సిలర్ సువర్ణ

రాయికల్: పట్టణంలోని 9వ వార్డులో డ్రెయినేజీల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని శనివారం వార్డు కౌన్సిలర్ శ్రీరాముల సువర్ణ కమిషనర్ చిరంజీవికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రెయినేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు.

### మహిళల హక్కుల గురించి తెలుసుకోవాలి

జగిత్యాల: మహిళల హక్కుల గురించి తెలుసుకోవాలని సాధికారత కో–ఆర్డినేటర్ అశ్విని అన్నారు. శనివారం కస్తూర్బా విద్యాలయంలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలతో అనేక నష్టాలు వస్తాయని, సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్‌లపై ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలన్నారు. బేటి బచావో, బేటి పడావోపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గౌతమి, లీగల్ కౌన్సిలర్ లావణ్య పాల్గొన్నారు.


పచ్చని చెట్ల మధ్య వెన్నముద్దల గండి

# వావ్.. వెన్నముద్దల గండి

- ఉట్టిపడుతున్న ప్రకృతి సోయగం
- తరలివస్తున్న పర్యాటకులు
- ఆకట్టుకుంటున్న వర్షపునీరు

సండే స్పెషల్

రాయికల్: చుట్టూ చెట్లు, ఎత్తైన కొండలు.. మధ్యలో జలపాతాలు ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటున్నాయి. ప్రకృతి సోయగంతో ఆకట్టుకుంటున్నాయి. వర్షాకాలం కావడంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు జలపాతాల వద్ద పర్యాటకులు సందడి చేస్తున్నారు. రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలో వెన్నముద్దల గండి పర్యటకులతో సందడిగా మారింది. వివరా ల్లోకి వెళ్తే... జగిత్యాల జిల్లా కేంద్రం నుంచి 35 కిలో మీటర్ల దూరంలో ఈ ప్రాంతం ఉంది.

రాయికల్, బీర్‌పూర్ మండలాల సరిహద్దు గ్రామం కట్కాపూర్ శివారులో వెన్నముద్దల గండి ఉంది. ఎటుచూసినా ఎత్తైన కొండల మధ్యలో జలపాతాలు ఉన్నట్లుగానే ఎటు చూసినా పచ్చదనం, ఎత్తైన కొండలు, కొండల మధ్యలో సాగే జలపాతం పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. దీనిని చూసేందుకు ప్రకృతి ప్రేమికులు తరలివస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో వెన్నముద్దల గండిలో జలపాతాలు చూసేందుకు జగిత్యాల జిల్లాతో పాటు, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన పర్యాటకులు వెన్నముద్దల గండికి వచ్చి ప్రకృతి ఒడిలో సేదతీరుతున్నారు. వారం రోజులుగా వర్షాలు సమృద్ధిగా కురుస్తుండడంతో గ్రామ శివారులోని హన్మాతురాయి నుంచి వర్షపు నీరు కొండల మధ్యలోంచి వర్షపు నీరు ప్రవహించి గోదావరిలో కలిసిపోతుంది.ఈ ప్రాంతాన్ని చుడటం కోసం వివిధ జిల్లాలకు చెందిన పర్యాటకులు కుటుంబ సమేతంగా వచ్చి ఎంజాయ్ చేస్తున్నారు.


ప్రకృతి అందాలు

#### పర్యాటకులు వస్తున్నారు



ఇటీవల వర్షాలు కురుస్తుండడంతో వెన్నముద్దల గండికి పర్యాటకులు వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్నారు. యువకులు ఫోటోషూట్ కోసం ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఆదివారం వచ్చిందంటే పర్యాటకులతో కోలాహలంగా ఉంటోంది.

– రాజమౌళి, మాజీ సర్పంచ్, కట్కాపూర్

#### పర్యాటక కేంద్రంగా గుర్తించాలి



కట్కాపూర్ గ్రామంలోని వెన్నముద్దల గండిని ప్రభుత్వం పర్యాటక కేంద్రంగా గుర్తించాలి. వర్షాకాలంలో ఈ ప్రదేశాన్ని చూడటం కోసం వివిధ జిల్లాల నుంచి తరలివస్తున్నారు. పర్యాటక కేంద్రంగా గుర్తిస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుంది.

– జాదవ్ అశ్విని, మాజీ జెడ్పీటీసీ

#### ప్రకృతిలో ఆహ్లాదంగా ఉంది



వెన్నముద్దల గండి పచ్చని చెట్లు, కొండల మధ్య ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. ప్రతీ ఏడాది కుటుంబ సభ్యులతో వచ్చి ఎంతో ఎంజాయ్ చేస్తాం. ఇలాంటి ప్రాంతాన్ని ప్రభుత్వం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి.

– కట్కం సౌజన్య, రాయికల్

### కేంద్ర సహాయ మంత్రిని కలిసిన మున్నూరు కాపు నాయకులు


బండి సంజయ్‌ను సన్మానిస్తున్న నాయకులు

కథలాపూర్: కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌ను జిల్లా మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ, బీసీ సాధికారిక సంఘం అధ్యక్షుడు బాదినేని రాజేందర్ శనివారం కలిశారు. జగిత్యాల జిల్లా మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమానికి రావాలని ఆహ్వానపత్రిక అందించి సన్మానించారు. వారి వెంట మున్నూరుకాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, ప్రతినిధులు సుధాకర్, శంకర్, తిరుపతి, రాజేశ్ ఉన్నారు.

**నిధులు మంజూరు చేయాలని వినతి**

మల్యాల: మండలంలోని పలువురు బీజేపీ నాయకులు, పద్మశాలీ సంఘ నాయకులు కేంద్ర ఉప హోం మంత్రి బండి సంజయ్‌ను శనివారం కరీంనగర్‌లో కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. మండల పద్మశాలీ కల్యాణ మంటపానికి నిధులు మంజూరు చేయాలని, రోడ్డు వేసేందుకు నిధులు కేటాయించాలని బీజేపీ నాయకులు మంత్రి బండి సంజయ్‌కు వినతి పత్రం సమర్పించారు.

### ఎరువుల దుకాణాల తనిఖీ

మేడిపల్లి: మండలంలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి వాణి తనిఖీ చేశారు. కమ్మరిపేట, రాగోజీపేట, లింగంపేట, కొండాపూర్ గ్రామాల్లోని ఫర్టిలైజర్, ఎరువుల దుకాణల్లో తనిఖీ నిర్వహించారు. డీలర్లు కచ్చితంగా ఈపాస్ మిషన్‌తో ఎరువుల అమ్మకాలు జరిపించాలని ఆదేశించారు. పురుగుమందులు, ఎరువులు, అమ్మే సమయంలోనే రసీదు కచ్చితంగా రైతులకు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ అధికారులు నరేందర్, సురేందర్ నాయక్ పాల్గొన్నారు.

### తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

జగిత్యాల: తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి తఫజుల్ హుస్సేన్ అన్నారు. తల్లిదండ్రులను పోషించకుండా పట్టించుకోని వారికి శనివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్‌కు చెందిన రాజారం, జగిత్యాలకు చెందిన గంగవ్వ వయోవృద్ధుల చట్టం కింద తమకు న్యాయం చేయాలని ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేయగా వారి కుమారులు, కోడళ్లను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. తీర్పును పాటించని వారికి ఆరునెలల జైలుశిక్షతో పాటు, జరిమానా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, పద్మజ పాల్గొన్నారు.

### పాఠశాలల్లో వసతుల కల్పనకు కృషి


పాఠశాలను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ జ్యోతి

జగిత్యాల: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. శనివారం అమ్మ ఆదర్శ పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పనులు చకచకా జరుగుతున్నాయన్నారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట కమిషనర్ సమ్మయ్య, ఏఈ శరణ్‌తేజ పాల్గొన్నారు.

### రైతులకు రుణాలివ్వాలి

జగిత్యాలఅగ్రికల్చర్: రుణమాఫీ అయిన రైతులకు తిరిగి పంట రుణాలు ఇవ్వాలని జిల్లా ఇంచార్జీ సహకారాధికారి, జెడ్పీ డిప్యూటీ సీఈవో రఘువరన్ శనివారం సందర్శించారు. సంఘంలోని రికార్డులు, రైతుల రుణమాఫీ ఖాతాలను పరిశీలించారు. సంఘంలో స్టాక్ పెట్టిన రసాయన ఎరువుల బస్తాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయికుమార్, సంఘం సీఈవో గాజెంగి వేణు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

### పోలీసుల శ్రమదానం

మల్యాల: మండలంలోని అడ్డరోడ్డు వద్ద గుంతలను ఎస్సై నరేశ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గుంతలు పూడ్చారు. ఇటీవల వర్షాలకు మండల కేంద్రానికి వెళ్లేదారిలో భారీ గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం ఎస్సై దృష్టికి రాగా, శనివారం తమ సిబ్బందితో కలిసి భారీ గుంతల్లో కంకర మట్టి పోసి, పూడ్చివేశారు. గుంతలు పూడ్చిన ఎస్సై, పోలీసులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

### లైవ్‌స్టాక్ అధికారుల బదిలీ

జగిత్యాల: జిల్లాలోని పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న నలుగురు లైవ్‌స్టాక్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. కోరుట్ల మండలం పైడిమడుగులో పనిచేస్తున్న వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్‌ను పొలాసకు, జగిత్యాల రూరల్ మండలం పొలాసలో పనిచేస్తున్న దైవవీణను సుల్తానాబాద్ మండలం గర్రెపల్లికి, మల్లాపూర్‌లోని మొగిలిపేటలో పనిచేస్తున్న ఊశన్నను ఆదిలాబాద్ జిల్లా చిర్రకుంటకు, సారంగాపూర్ మండలం రేచపల్లిలో పనిచేస్తున్న సాబిర్‌ను కోరుట్ల మండలం పైడిమడుగుకు బదిలీ అయ్యారు. జిల్లా పశువైద్యాధికారి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు.



కథలాపూర్ మోడల్‌స్కూల్‌లో గోరింటాకు వేడుకలు, సారంగాపూర్‌లో బోనాలతో విద్యార్థినులు

### వైభవంగా బోనాలు

జగిత్యాల/ సారంగాపూర్/రాయికల్/కథలాపూర్/మేడిపల్లి: జగిత్యాల జిల్లా కేంద్రంలోని కిడ్డీ పాఠశాలలో, సారంగాపూర్ మండలం రేచపల్లి బెన్‌హిన్ పాఠశాలలో,రాయికల్ పట్టణంలోని ప్రగతి, విశ్వశాంతి ఉన్నత పాఠశాలల్లో,కథలాపూర్ మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్, కళాధార పబ్లిక్ స్కూల్‌లో,మేడిపల్లి మండలంలోని కొండాపూర్ డీపెప్ స్కూల్, అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ రీతిలో దుస్తులు ధరించి, బోనాలను ఎత్తుకుని సందడి చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి.

### మత్తడికి తాత్కాలిక మరమ్మతు చేపట్టాలి


చెరువును పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లిరూరల్:మండలంలోని ఆత్మకూర్ పెద్దచెరువు చిన్న మత్తడికి తాత్కాలిక మరమ్మతు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మత్తడి దెబ్బతినడంతో శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. చెరువులోని చేపలు కొట్టుకుపోతున్నాయని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ సమస్యపై విన్నవించినా అధికారులు పట్టించుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి,మాజీ జెడ్పీటీసీ లింగారెడ్డి,నాయకులు దిలీప్‌గౌడ్, శ్రీనివాస్,ప్రదీప్‌రెడ్డి, భూమారెడ్డి, గంగారెడ్డి, నర్సిరెడ్డి, పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి


సమావేశంలో పాల్గొన్న చైర్మన్,వైస్ చైర్మన్

రాయికల్: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అన్నారు. మున్సిపల్ సాధారణ సమావేశం శనివారం కార్యాలయంలో నిర్వహించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో పట్టణంలోని పలు వార్డుల్లో మురికినీరు నిల్వ లేకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్‌పౌడర్, యాంటి లార్వా స్ప్రే చేయాలన్నారు. పట్టణంలోని విద్యుత్ దీపాల సమస్యలు, పలు వార్డుల్లో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని పలువురు సభ్యులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తామన్నారు. పట్టణంలోని 12 వార్డుల్లో స్లాబ్ కల్వర్టులు, డ్రెయినేజీలు నిర్మించేందుకు రూ.20 లక్షలతో తీర్మానం చేశారు. పాత బస్టాండ్ నుంచి గాంధీచౌక్ వరకు రోడ్డును ఆక్రమించి నడుపుతున్న చిరువ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. రామాజీపేట బ్రిడ్జిపై బురద ఏర్పడకుండా చర్యలు చేపడతామని చైర్మన్ తెలిపారు. అనంతరం 18 అంశాలను ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రమాదేవి, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు మహేందర్, సాయికుమార్, శ్రీధర్‌రెడ్డి, మహేశ్ గౌడ్, సునీత, శ్రీరాముల సువర్ణ, మ్యాకల కాంతారావు, మేనేజర్ ప్రకాశ్, ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


డీఈవోకు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

జగిత్యాల: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డీఈవోకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జులై 31న ఛలో హైదరాబాద్ కార్యక్రమం ఉన్నందున ఆరోజు వంటలు చేసేందుకు ఎవరూ రాలేమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెనిఫెస్టోలో పెట్టిన రూ.10 వేల వేతనం చెల్లించేలా వంట కార్మికులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెన్న మహేశ్, సుతారి రాములు, జమున, జయశ్రీ పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు డిమాండ్ చేశారు. పట్టణంలోని మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి ధర్నా చేపట్టి జిల్లా విద్యాధికారికి వినతిపత్రం సమ ఈ నెల 31 న చలో హైదరాబాద్ పిలుపునిస్తున్నామని, కార్మికులంతా కదలి రావాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు కొంక లక్ష్మి, సంగెపు పద్మ, జమున,ఎండీ మౌలానా, తదితరులు పాల్గొన్నారు.

**▸ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరేయాలి**

ఇబ్రహీంపట్నం: స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో బీజేపీ జెండా ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎలేటి నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అమ్మక్కపేటలో నిర్వహించిన మండల కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు, నాయకులకు అన్ని విధాలుగా అండగా ఉండి, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీలుగా గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బాయి లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు సుంచు రణధీర్, వెంకటేశ్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

**▸ ధర్మపురిలో వార్డు ఆఫీసర్ల ఎన్నికలు**

ధర్మపురి: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం వార్డు ఆఫీసర్ల ఎన్నికలు జరిగాయి. సంఘం అధ్యక్షుడిగా డి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా కొశెట్టి ప్రమీల, రెంటం వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా బిట్ల మురళి, క్యాషియర్‌గా నల్ల అంజయ్య, మద్దెల మల్లేశం, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

**▸ ట్రాన్స్‌కో అధికారులకు ప్రశంసలు**

కథలాపూర్: వినియోగదారులకు సేవలందించడంతో ఉత్తమ పనితీరు కనబరిచిన ట్రాన్స్‌కో అధికారులకు ట్రాన్స్‌కో జిల్లా నోడల్ చీఫ్ ఇంజనీర్ తిరుమల్‌రావు శనివారం ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. కోరుట్ల రూరల్ ఏడీఈ బొప్పరాతి రఘుపతి, కథలాపూర్ ఏఈ ఎం.డీ జమీల్‌పాషా, మేడిపెల్లి ఏఈ విశ్వతేజలు జిల్లా అధికారులతో ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

**▸ విద్యుత్ ఉద్యోగులకు సన్మానం**

జగిత్యాలజోన్: విద్యుత్ శాఖ సీఎండీ ప్రవేశపెట్టిన ర్యాంకింగ్ విధానంలో రాయికల్ సెక్షన్‌ను ముందు వరుసలో నిలవడంతో సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ కె.అర్జున్‌తో పాటు సిబ్బందిని శనివారం సీజీఎం తిరుమల్‌రావు సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌ఈ సత్యనారాయణ, డీఈ రాజిరెడ్డి, ఏడీఈ హరీశ్ పాల్గొన్నారు.

**▸ నీట్ ఫలితాల్లో మైతాపూర్ విద్యార్థి ప్రతిభ**

రాయికల్: మండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన సద్ది హర్షగ్రీవరెడ్డి నీట్ యూజీ పరీక్ష తుది ఫలితాల్లో జనరల్ కేటగిరిలో ఆలిండియాలో 30,432వ ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా హర్షగ్రీవరెడ్డిని నాయకులు, విద్యావేత్తలు శనివారం అభినందించారు.

**▸ యువకుడు అదృశ్యం**

కథలాపూర్: మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన మద్దినేని తిరుమలేశ్ అనే యువకుడు అదృశ్యం కావడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీన్‌కుమార్ శనివారం తెలిపారు. తిరుమలేశ్ శుక్రవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బంధువుల, మిత్రుల ఇళ్లలో వాకబు చేసిన వివరాలు తెలియలేదు. యువకుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

**▸ కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి**

ఇబ్రహీంపట్నం : కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, ఉపాధ్యాయులకు త్వరలోనే మినిమం టైం స్కేలు ఇప్పిస్తామని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినిపెల్లి ఆనందరావు తెలిపారు. శనివారం ఇబ్రహీంపట్నం, మండలంలోని డబ్బా, వర్షకొండ, గోధూర్, తిమ్మాపూర్ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి సభ్యత్వలను నమోదు చేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూటీఎస్ మండల అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

**▸ ఉపాధ్యాయులకు అండగా పీఆర్టీయూ**

మల్లాపూర్: ఉపాధ్యాయులకు పీఆర్టీయూ అండగా నిలుస్తుందని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం చేపట్టిన సభ్యత్వ నమోదులో పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసమే పీఆర్టీయూ ఉద్యమిస్తుందన్నారు. సీపీఎస్ రద్దు కోసం పీఆర్టీయూ అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎనుగందుల శ్రీనివాస్, మాజీ జిల్లా అధ్యక్షుడు కోగిల కృష్ణ, టీఎస్ రాష్ట్ర కార్యదర్శి లక్కిడి శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగరావు, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

**▸ పగలు వెలుగుతున్న వీధి దీపాలపై ఆరా**

సాక్షి స్పందన

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో వీధిదీపాలు నిరంతరం వెలగడంపై అధికారులు స్పందించారు. రాంచంద్రంపేట,కేసీఆర్ తండా గ్రామాల్లో వీధి దీపాలు అలానే వెలుగుతుండడంపై ఈ నెల 26 న 'పగలు వెలుగుతున్న వీధి దీపాలు' అని సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన విద్యుత్ శాఖ ఏడీఈ దురిశెట్టి మనోహర్ వీధిదీపాల నిర్వహణ గ్రామ పంచాయతీలదేనని, ప్రతిరోజు ఉదయం గ్రామ పంచాయతీ ఎలక్ట్రిషియన్‌లు విధిగా ఫ్యూజ్‌ను తొలగించాలని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శుల దృష్టికి తీసుకెళ్లి విద్యుత్ వృథా అరికట్టాలని సూచించినట్లు తెలిపారు.

**▸ రావిచెట్టుకు జన్మదిన వేడుకలు**


రావి చెట్టు వద్ద కృష్ణ

మేడిపల్లి: గతేడాది జూలైలో ఉమ్మడి మేడిపల్లి మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రంలోని రచ్చబండ వద్ద వేపచెట్టు కూలిపోయింది. ఆ వేపచెట్టు కింద నిత్యం వందల సంఖ్యలో మండలం నుంచి వచ్చే ప్రజలు సేద తీరేవారు. గంగపుత్రులు ఆవేపచెట్టు కిందే చాపలు అమ్మేవారు. ఈ చెట్టు గాలివానకు కూలిపోవడంతో సమీపంలో నివాసం ఉంటున్న దేశవేని కృష్ణ జూలై 27 తేదీన రావి చెట్టును నాటి దాని సంరక్షించాడు. ఆ రావి చెట్టు ఇప్పుడు ఏపుగా పెరిగి ఏడాది పూర్తి చేసుకోగా, చెట్టుకు జన్మదిన వేడుకలు నిర్వహించాడు.అతన్ని పలువురు అభినందించారు.

**▸ అమ్మ పేరుపై మొక్కలు నాటిన విద్యార్థులు**

కోరుట్ల: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శిక్షా సప్తాహ కార్యక్రమాల్లో భాగంగా ఐదో రోజు విద్యార్థులు ఇకో క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఏక్ పేడ్ మాకే నామ్ (అమ్మ పేరుపై ఒక మొక్క) తమ తల్లి పేరు మీద ఒక్కో మొక్క నాటారు. కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణమోహన్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.